


• చింతపట్ల సుదర్శన్ •

క్యాంటీన్‌లో కప్పుల చప్పుడు, పై కప్పు ఎగిరిపోయేలా వుంది. కనక, బంగారు బాబులూ, మామూలు బాబులూ కూడా కాఫీ కప్పులు ఫలహార పళ్ళేలు, నైసుగా మోసుకొచ్చుకుంటున్నారు. కౌంటరు మీద సత్తు బిళ్ళల కోసం రూపాయల్ని విసిరేగుంపు బ్రాకెట్టాటగుంపులా తయారైంది. ప్రతివాడికీ, ఏదో ఒకప్పుడు ఏదో పనిమీద కనీసం ఒక్కసారైనా University ప్రదక్షిణం తప్పదు. అంత పెద్ద విగ్రహం చుట్టూ ప్రదక్షణ చేసిన వాళ్ళు ఆపసోపాలు పడుతూ క్యాంటీన్‌లో తీర్థం కొనుక్కుతాగకతప్పదు. అలా వచ్చినవాళ్ళకి Students నీ దెయ్యవ్వస్తకాల్ని గాగుల్సునీ చూట్టం తప్పదు. పైన ఫ్యానులోంచి గాలి, కిటికీలోంచి దూరాన బస్సుకోసం పరిగెత్తే చీరలు ప్యాంట్లూ ఇంట్రస్టింగుగానే వుంటుంది కొత్త వాళ్ళకి. University అనే మహా ఆడవిలో కాక కలకత్తా లాంటి సిటీలో వున్నట్లనిపిస్తుంది. (Library వెనక్కి వెడితే అడవి కనిపించే సంగతి అనవసరం) కొత్త వాళ్ళనొదిలేస్తే పాతవాళ్లు అంటే Students కి క్యాంటీన్ Damn Bore కానిచోట్లల్లో ఒకటి. ఫ్రెండ్స్ అంతా కనబడే నిహోట్లు చెప్పేసే చోట్లల్లో ఒకటి. అన్నింటికీ మించి కాఫీ వున్నచోటు కాలేజి కుర్రవాడికి క్లాసురూం తలనొప్పిని తప్పించే చోటు.

అందుకే అక్కడి వాతావరణం ప్రశాంతంగా వుంటుంది. కప్పులూ, హడావిడి పడే జనం సంగీతం వినిపిస్తారు. కాబట్టి మరో గ్రామఫోన్ అవసరంలేదు. లేదుకూడా. ఉస్మానియాకి విద్యార్థులు కొందరు లైఫ్‌నుఎంజాయ్ చేసుకుంటానికొస్తారు. మరికొందరు జీవితాల్ని వెతికేవాళ్ళలో చాలా మందికి అది ఎండమావే అని చెబితే నష్టం ఏంలేదు. ఎవళ్ళు ఎలా వచ్చినా ఈ సముద్రంలో అలలకిలాగా తేలిపోతూ వుంటారని కంపేనీ అనుకుయ్యటం తప్పే.

కావలిస్తే రాధాకృష్ణ నడగండి. కాంటీన్‌లో ధారాపాతంగా వాంతి చేసుకునే కుళాయి దగ్గర గ్లాసులు పట్టుకుని (అందరు సమానులే) వుంటారే అక్కడికి సరిగ్గా 60 డిగ్రీల్లో (ఇలా calculate చేసి ఎందుకు చెపుతున్నానంటే రాధాకృష్ణ B E civil engineering విద్యార్థి కదా) వున్న స్టీలుటేబుల్

పక్కన కిటికీ దగ్గరకి కుర్చీ లాక్కుని ఆవతలకి చూస్తున్నాడు.

టేబుల్ మీద కాఫీ కప్పు(ఖాళీది) లో ఈగలు ఒకటి రెండు చుక్కలకోసం వాలి ఎగిరి మళ్ళీ వాలుతూనే ఉన్నాయి.

రాధాకృష్ణ కాంపస్‌లో అడుగు పెట్టిన రోజు చాలా చెడ్డరోజు అయ్యుంటుందని అనుకుంటున్నారా! అవును-కాదు. అంతకంటే ముందునుంచీ P.U.C. first class లో పాసయిన నాట్నుంచీ మొదలయినయి చెడ్డ రోజులు. ఇంకా కొంచెం think చెయ్యి రాధాకృష్ణా అంటె మెట్రిక్ పాసయినప్పుడే అంటాడు. గుమస్తాల కొడుకులు I.A.S- Officerలు డాక్టర్లు Engineers అయిపోవటం సినీమాలో నిమిషాలమీద జరిగిపోతుంది. కానీ ఎన్ని యుగాలు పడుతుంది. మెదడు వాచీ కొలత తీసుకొంటె పైకి చదివించలేని నాన్న మంచి మార్కులతో పాసయిన కొడుకూ అన్నిచోట్ల ఉన్నారు. మంచిమార్కులతో పాసయిన అబ్బాయికి సాయంచేసే వాళ్ళు మాత్రం అన్నిచోట్లా ఖచ్చితంగా లేరు. ఎగరటానికి ప్రయత్నం చేసేవాళ్ళకి, ఎగరలేం అనీ, రెక్కలు చాలవనీ చెప్పే గుండెలుండవు. ఆశ ఒకటి Cancerలాగా పట్టి పీడిస్తుంది. అది కారణంగా కష్టాల మీద నడచి యూనివర్సిటీ ''ప్రీ'' పాసయినాడు రాధాకృష్ణ. వాట్టి పాసయితే బావుండేది. ఏ papers ఎవరు కరక్టు చేస్తున్నదీ తెలీకపోయినా $firs_t$ న పాసయినాడు. అంటె ఆ తప్పు కారణంగా ఒంటి నిండా Engineering పురుగులు పట్టినాయి.

పది మందీ నువ్వే పని చెయ్యలేవు ఏదన్నా ఉద్యోగం చిలకకొయ్యకి తగలెయ్ అని బి యస్సీ. చదివించమని జనం పోరు పెడుతుంటె రాధాకృష్ణ తండ్రికి ఏదో చెయ్యాలనిపించింది. ఆవేశం ఆలోచననీ, పరువునీ చంపేస్తుంది, చంపేసింది. ఉన్న ఎకరంనేలా గుప్పెడు రూపాయల కింద మారింది. అది అట్లా మారటానికి రాధాక్రిష్ణ కన్నీటి వర్షమూ కురిసింది.

ఇవన్నీ అయ్యాక భయం భయంగా బిక్కు బిక్కు మంటూ Third class వాడు Firs t class compartmen t లోకి వచ్చినట్టు కాలేజికి వచ్చాడు. ఇక్కడెక్కడా నిరాశా, ఏడుపు లేవు ఎవరిని చూసినా ''హాయ్-హాయ్ అంతా Friends ప్రొఫెసర్ని తిట్టడానికి అమ్మాయిలకి 21 చెయ్యడానికి (21 వఏడున మళ్ళీ నామకరణం) తప్పితే ఇంకేం లేదు. కాదా కాఫీ కప్పు. రామక్రిష్ణా థియేటరు.

వొచ్చింది మొదలు వంటరి తనమే పుట్టి బుద్ధి ఎరిగినప్పటినుంచి తండ్రితో కూడా సరిగా ముఖాముఖీగా మాటాడి ఎరగడు. బుద్ధి ఎరక్క ముందుకూడా ఎవరి దగ్గరికి వెళ్ళేవాడుకాదట ముట్టుకుంటె రోదన పారాయణం చేసేవాడట. (వాళ్ళమ్మ అంటూ వుంటుంది.)

ఇట్టాంటి రాధాకృష్ణకి యూ ని వ ర్సి టీ భూతమూ అడవీ కావచ్చు.

రాధాకృష్ణ లాగా ఆ వాతావరణంలో కల్సిపోని Poor Fellows ఎందరు లేరు. ఉన్నారు. అయితే వాళ్ళు మాత్రమే Un versity కారు గదా!

కిటికి లోంచి చూపు ఫ్యానుమీదకి మరల్చిన రాధాకృష్ణ కళ్ళలో నీళ్ళు ఆ నీళ్ళలో గిర్రున తిరిగే ఫ్యాను.

రాధాక్రిష్ణ ఏడిస్తే! రాధాక్రిష్ణ ఏడుపు క్యాంటిన్ నిండా నీళ్ళుగా ప్రవహిస్తే ఇదేం న్యూసెన్సు అని వాటర్ వర్కర్సుకి ఫోను

చేస్తే చేసేస్తారు. తప్పు ఎవరి కేం పట్టింటి. ఎంతమంది ఏడవరు. సినీమాలో ఏడిస్తే... పాపం అంటాం కానీ బయట ఎవరినన్నా ఓదార్చలంటె ఎంత "Shame"గా ఉంటుంది

రాధాకృష్ణ ఎన్నడు ఏడవలేదనను. ఏడవడం తప్ప మరేంరాదతనికి నిజానికి. సైటు చెయ్యలేదు ఫుట్‌బాల్ ఆడలేదు. అమ్మాయిల్ని ఢీ కొట్టలేదు సిగరెట్లు కాల్చలేదు. జోకులు వెయ్యనూలేదు వేస్తేeasyగా అర్థం చేసుకోనూలేదు. చేసుకున్నా పెద్దగా free గా నవ్వనూ లేదు.

రాధాకృష్ణ చెయ్యలేనివి చాలా ఉన్నాయి కాని ఏడుపు మాత్రం కాదు.

ఏడో ఏడు వచ్చినప్పటి నుంచి 10 పైసలకు ఏడుపు మొదలు పెట్టిన రాధాకృష్ణ ఇంకా చాలా వాటికోసం ఏడవాల్సి వస్తుంది.

రేపేమవుతుందో తెలియదు. ఎప్పుడు మనియార్డరు వస్తుందో రాదో తెలీదు. అయిన పుస్తకాలు, డ్రాయింగులు రోజుల్ని దుకుంటూ వస్తున్నాయి. నిజమేhe was alright tosome extent ఏడుపు గొంతులోంచి కళ్ళలోంచి వచ్చేంత "క్లయిమాక్సు" ఇప్పటి వరకు రాలేదు. కళ్ళనీ, గొంతునీ మెదడ్ని ఇప్పటి దాకా కంట్రోల్ చేస్తునే వున్నాడు.

ఇవాళ ఉదయం ఎవడి ముఖం చూశాడో సరిగా జ్ఞాపకంలేదు రాధాకృష్ణకి. బాంకులో తన వెనక పక్కా నుంచున్న ముఖాలు జ్ఞాపకం లేవు రాధాకృష్ణకి కానీ...

నిన్న ఇంటినుండి M.O. తో పాటు కవరూ రావటం బాగా జ్ఞాపకం ఉన్నది.

కానీ, తన వెనుక జేబులోంచి 150 రూపాయలు మాయం కావటము మాత్రం గుర్తుకు రాలేదు. ముందు, నాలుగైదు తలలు న్నాయని. జేబులో చెయ్యిపెట్టేదాకా, ఆ తరువాత, టైఫాయిడ్ వచ్చినరోగి కదల వద్దంటే బలవంతంగా కదిలినట్టు కదిలి Canteen లోకి రావటం, కాఫీ త్రాగటం, జేబులో చిల్లర డబ్బులు మాత్రమే మిగిల్చి, మళ్ళీ


నిష్పాక్షిక వ్యాఖ్యలకు

నిశితమైన విమర్శలకు

ప్రజాతంత్ర

చదవండి

నవ్వటం, ఇవ్వన్నీ ఇంకా జ్ఞాపకం క్రింద మారలేదు. కదుల్తూనే వున్నవి. మళ్ళీ మళ్ళీ జరుగుతూనే వున్నాయ్.

వాంద, ఏభై .........వాంటిని ఏదో జంతువు పీక్కు తింటూన్నట్టుంది. అమ్మా, నాన్నా. సర్టిఫికేట్లూ! పుస్తకాలూ, డ్రాయింగ్స్. ప్రొఫేసర్లు అంతా నీళ్ళల్లో కొట్టుకుపోతున్నారు రాధాకిష్ణతో పాటు.

నొట్లోకి నీళ్ళు పోతున్నయి, ఉక్కిరి బిక్కిరి అవుతున్నాడు... నీళ్ళు... చల్లగా బరువుగా... కళ్ళు కన్పించకుండా...... శ్వాస ఆగిపోయేట్టుంది... మునిగిపోతా... ననుకుంటుంటే ఏదో దుంగ చేతికి అడ్డు తగల్తూవచ్చింది. ఆసరాగా తీసుకుంటే బతక వచ్చుగానీ ఎందుకో తోసేస్తున్నాడు- దూరంగా విసిరి వేయాలనుకుంటున్నాడు.

ఆ దుంగ తెల్లకాగితం ఆ కాయితం నిన్న M.O తో పాటు కవరులో వచ్చింది. ఆ కవరులో రాధాకృష్ణ నాన్న వ్రాసింది. వాటిల్లో అక్షరాలు కన్పించటంలేదు. వేళ్ళకి ఉంగరాలు సిల్కు చొక్కా మనిషి, పక్కన కాటుక డబ్బీలాంటి అమ్మాయి. అ అమ్మాయి చేతిలో తాళితాడు, తన మీదికే వస్తోంది కట్టటానికి ఆ ఉంగరాలాయనికి ఆడబ్బియే ఆస్తి. అది కాకుండా ఉన్న ఆస్తితో తన్ని ఇంజనీరు చేస్తాట్ట. ఆ పుస్తె కట్టించుకుంటే, డబ్బు పంపడం కష్టంగా వుంది. అమ్మిన భూమి మళ్ళీ మళ్ళీ అమ్మలేంకదా, ఇదొక్కటే, మార్గం... అంటున్నాడు నాన్న రాధాకృష్ణ నొసటి మీద గీతలు ఆ తెల్ల కాగితమ్మీద రాసివున్న వాక్యాల్లాగా అడ్డం దిడ్డంగా ఉన్నాయి. అందులో ఇప్పుడు పరీక్ష ఫీజు పోయ్యేరాతా, ఇప్పటిదాకా, ఆ తాళికాట్టించుకునే విషయం ఆలోచించని వాడ్ని ఆలోచింప చేసే రాతా ఉన్నాయి.

ఆ కాటుకని రాధాకృష్ణ చాలా చూశాడు. చిన్నప్పుడు తన్ని 'టొమాటో' అనేదికూడా అదంటే అసహ్యం.

పెళ్ళి ముహూర్తం పెట్టితేకానీ పరీక్షఫీజు దొరకదు. ప్రస్తుతానికి.

తాళి కట్టించుకుంటే తప్ప నీళ్ళు వెనక్కిపోవు ఎప్పటికీ......

తను చాలా తప్పు చేశాడనిప్పుడు తెల్సింది రాధాకృష్ణకి. ఆ కాళంలోకి విమానం ఎగిరాక ఇంధనం సంగతి ఆలోచించటం అయ్యిందన్నప్పుడు తెలిసొస్తోంది. మెట్రిక్ అవగానే ఉద్యోగంలో చేరి ఉంటే జలగల్లాగా పీడించే ఆశల్నీ. కోరికల్నీ, ఒక్కవేటున తెగ నరికేసి ఉంటే... ఇలా ముళ్ళ కంచెమీదపడి, తీసుకోలేక help అనరిచేగతి పట్టేది కాదు.

దరిద్రం, తన First Class P. U. C Crtificate వెంట వచ్చేస్తుందన్న సంగతి తెల్సి ఉంటే ఇలా జరిగి వుండేది కాదు. తన అసలుపుట్టకుండా వుంటే "ఎలాగ" జరిగి ఉండేది.

పుట్టేడు<br>
ఏడుస్తూ—<br>
పెరిగేడు.<br>
ఏడుస్తూ<br>
బతకాలి—<br>
ఎలాగ ? ?

*